# ఎందుకో???

కోటమర్తి వెంకటరమణమూర్తి

●

ప్రకృతి పారవశ్యతలో — నిశాకాంత ఉపలాలనతో — నిద్రాదేవి వడిలో — క్షామరాక్షసి పిసాసాకరనృత్యంతో—భీకరంగా చెలరేగే ఆకలి జ్వాలలకి ఎదురీత ఈదుతూ — కలతనిద్ర వహించిన దరిద్రజీవితానికి వళ్లు చుర్రుమనే లేత యెండ— మళ్లా తన నికృష్ట దారిద్ర్యజీవితాన్ని స్మృతి పథానికి తెస్తూ మేలుకొలిపింది! ఈ రోజు ఏలాగా? అన్న దీర్ఘ సమస్య ప్రత్యక్షమై కళ్లముందు నృత్యం చేస్తూంటే — పాలుపోని ప్రాణసంకటంతో ఆశ — నిరాశ — ల మీద అడుగులు లెఖ్ఖిడుతూ — యాతనా సముద్రం యీదడాకి బయలుదేరాయా నిర్భాగ్య జీవితాలు! ......

తొలిరోజునుండి లేకపోవడంనుంచి, ఎముకలు కొరికే ఆకలి సహిస్తున్నా, మధ్యాన్నం రెండు గంటలవరకూ తిరిగింది. ఆకలి చల్లార్చుకోడానికి-- కాని తన ప్రయత్నమంతా నిష్ప్రయోజనమయింది! పట్టెడన్నంపెట్టి ఆకలి చల్లార్చే అనాథ ఆదరులు కనుపించలేదు......

మొహం తిరిగిపోతున్నా సెగలు మాడ్చే ఆకలి మంటను చల్లార్చుకోడానికి ప్రక్క గుమ్మం ఎక్కి దిగలాగే హీనస్వరంతో — అమ్మా ఆకలి — పట్టెడన్నం పెట్టించండి, కళ్లు తిరుగుతున్నాయి అంది— లోపలనుంచి ఓకర్కశస్వరం, "పో—పో... ముష్టిముండా, వేళాపాళా లేదూ, దిక్కుమాలిన ముష్టికి. నిన్నెవరు కని వదిలేసారు వూరిమీదికి. సమాధానం చెప్పలేక నోరు నొప్పెడుతుంది......

"అవును బాబు అవును! మాకుదిక్కు లేదు! మా జీవనమే ముష్టి! మమ్మల్ని కని వదిలి వేసిన వాళ్లెవరంటారా, హృదయంలేని భగవంతుడు! హృదయమే కాదు — నామరూపాలుకూడా లేవు. వాడికి?... మీకా? డబ్బే దిక్కు? ఆడబ్బు అర్జించడమే జీవనం? డబ్బే మిమ్మల్ని కంది? ఒకటేమిటి — రెండేమిటి, డబ్బుతోటే పుట్టి, డబ్బుతోటే నశిస్తారు.?... అహ్హ ...అహ్హ... స్మృతిలేని ఆకలితో ఒళ్లుతెలియని మాటలనేసింది, పిచ్చిదానిలా.... ఆ మాటలకి కోపం వచ్చిందా దాతకి, సహజమేకదూ? ... ఆపలేని ఆవేశంతో — ముష్టిముండా — ఏమిటి నోటికొచ్చినట్టూ పేలుతున్నావంటూ లోపలినుంచి పాదరక్ష పట్టుకొచ్చి కోపం తీరినంత కసిగా విసిరేశాడు. ...... ఆఫీసునుంచి ఇంటికొస్తున్న కొడుకు ఆగండి నాన్నా అంటూ అడ్డుకోడానికొస్తే అతనికి తగిలిందా పాదరక్ష ప్రహారం—

ముందే తనకి తగిలినట్టు భావించి మొహంతిరిగి పడిపోయిందా ముష్టిది... ఎందుకో???......




మెరుపువంటి చురుకుదనం, యవ్వనం, బలం, ఉత్సాహం. యివి నిత్యమూవుండాలి. తాత్కాలికోద్రేకంకాకుండా పదికాలాలపాటు నిలచే ఉత్సాహ బలములను "బిజలీవటి" మీలో ప్రవేశపెడుతుంది. ప్రాచ్య ప్రతీచీ వైద్య విధానాలు రెండూ కొనియాడిన ఓషధీ సంయోగమే ప్రసిద్ధిగన్న బిజలీవటి. 80 మాత్రల సీసా రు 2-0-0 మాత్రమే. పోస్టేజి వేరు. నేడే వ్రాయండి.

**బిజలీవటి**

శ్రీ శృంగార్స్, 15 మ్యాక్స్ట్రీట్, మన్నడి, మద్రాస్.